నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,28 మార్చి 2025 8 పేజీలు

## పేద కుటుంబానికి డాక్టర్ మనోజ్, కుమార్తె వైష్ణవి వితరణ





- మిగతా 2 లో..

### 2027 పుష్కరాలకంటే ముందుగానే

# పోలవరం పూర్తి








- జాతికి అంకితం ఇచ్చేలా అధికారులు, కాంట్రాక్టర్లు చిత్తశుద్ధితో పనిచేయాలి
- పాపికొండల నుండి ధవళేశ్వరం వరకు పర్యాటకంగా అభివృద్ధి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను నిర్దేశించిన సమయంలో పూర్తిచేయని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టేందుకు వెనుకాడబోమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం అధికారులు, కాంట్రాక్టర్లతో సీఎం ప్రాజెక్ట్ సమావేశపు హాలులో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ను 2027 పుష్కరాలకు ముందుగానే పనులు పూర్తిచేసి జాతికి అంకితం ఇచ్చేలా లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు. ఇందుకు గాను కాంట్రాక్టర్లు వారికి కేటాయించిన పనులను నిర్దేశించిన సమయానికంటే ముందుగానే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి నెలాఖరుకు కాంట్రాక్టర్లకు నిర్దేశించిన పనులలో కొంతమంది కాంట్రాక్టర్లు వెనుకబడి ఉండడం,కొందరు సమావేశానికి హాజరు కాకపోవడంపై ముఖ్యమంతి స్పందిస్తూ పోలవరం ప్రాజెక్ట్

- తరువాయి 2లో..





## కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి

– కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ పుట్టా మహేష్ విజ్ఞప్తి

**దిల్లీ/ఏలూరు,మేజర్‌న్యూస్:**కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం ద్వారా అక్కడ నివసిస్తున్న ప్రజలకు భరోసా కల్పించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కొల్లేరు ప్రజల పక్షాన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం లోక్ సభలో గళం విప్పారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని

- తరువాయి 2లో..

## ప్రతి ఒక్క ముస్లింకు మంచి జరగాలి

జిల్లా అభివృద్ధి పథంలో నడిపించడానికి ముస్లింలు తోడ్పాటు నందించాలి.. జిల్లా కలెక్టర్





**భీమవరం,మేజర్‌న్యూస్:**జిల్లామైనారిటీస్ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రంజాన్ పరిష్కరించుకుని గురువారం రాత్రి భీమవరం యల్.హెచ్.టౌన్ హాల్ నందు నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు,జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి,జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ముస్లింలకు అత్యంత పవిత్రమైనది రంజాన్ మాసం అని,కఠినమైన ఉపవాస దీక్షతో శరీరాన్ని, ఆత్మనిశుద్ధి చేసుకోవడంతో పాటు, పేదలకు సహాయంగా దానధర్మాలను చేయడం రంజాన్‌మాసం విశిష్టత అన్నారు.ప్రతి ఒక్క ముస్లింకు మంచి జరగాలని,విద్యా,వ్యాపారం, ఉపాధిలో రాణించాలని ఆకాంక్షించారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రతి ఒక్కముస్లిం తోడ్పాటు నందించాలని ఈసందర్భంగా కోరారు. జిల్లాలోని ముస్లింలు అందరికీరంజాన్

- తరువాయి 2లో..

## 73 శాతం పోలవరం పూర్తి






- వైసిపి హయాంలో జరిగిన తప్పు చరిత్రలో క్షమించరానిది
- ప్రాజెక్టు సందర్శన అనంతరం సీఎం చంద్రబాబు మీడియా సమావేశం

**ఏలూరు,మేజర్‌న్యూస్:** పోలవరం ప్రాజెక్టు కట్టాలని 1941లోనే ప్రణాళికలు సిద్ధమయ్యాయి అప్పుడు ప్రాజెక్టు కట్టలేక ధవళేశ్వరం బ్యారేజ్ కట్టారు రెండు వేల టీఎంసీలు సముద్రంలోకి వెళ్తున్నాయి 400 టీఎంసీలు వాడుకుంటే ఏపీని కరవురహితం చేయవచ్చు విభజన చట్టంలో పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా పెట్టారు ప్రాజెక్టును చేయగల్గుతామనే ధీమాతో ముందుకెళ్లాం ఏడు మండలాలు తెలంగాణా లో ఉంటే ప్రాజెక్టు పూర్తికాదని ఆనాడు బావించి ముందుకెళ్లామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం పోలవరం ప్రాజెక్టు సందర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. రెండు రాష్ట్రాలు ఏర్పడడానికి జూన్ 2 డెడ్ లైన్‌గా ఉంది.జూన్ 2దాటితే రెండురాష్ట్రాలుబిల్లు ఆమోదించాలి. ఏడు మండలాలు ఏపీకి ఇవ్వడం ప్రాజెక్టుకు దోహదమైంది పోలవరం ప్రాజెక్టును 73శాతం పూర్తిచేశాం. పోలవరంపై 82సార్లు వర్చువల్‌గా సమీక్షించాను. పోలవరం

- తరువాయి 2లో..

# 2027 పుష్కరాలకంటే ముందుగానే పోలవరం పూర్తి





**మొదటిపేజి తరువాయి**

జాతీయ ప్రాజెక్ట్ అని దీని దృష్ట్యా పనులు పూర్తి చేయడంలో కాంట్రాక్టర్లు అలసత్వం వహించవద్దన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు దశలవారీగా లక్ష్యాలను నిర్దేశిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. డయాఫ్రమ్ నిర్మాణాన్ని 2025 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని,రైట్ మెయిన్ కెనాల్ కనెక్టవిటీ లను జులై, 2026 నాటికి పూర్తిచేయాలన్నారు. ఈ సి ఆర్ ఎఫ్ –గ్యాప్ 1 పనులను 2026 మార్చిలోగా పూర్తి చేయాలన్నారు.ఈసిఆర్ఎఫ్ –గ్యాప్ 2 పనులను 2027 డిసెంబర్ నాటికి లక్ష్యం నిర్దేశించినప్పటికీ గోదావరి పుష్కరాల కంటే ముందుగానే 2027, ఏప్రిల్ నాటికి పూర్తిచేసి, జాతికి అంకితం చేసేలా అధికారులు, కాంట్రాక్టర్లు పనిచేయాలన్నారు. అర్హులైన ప్రతీ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాపికొండల నుండి ధవళేశ్వరం వరకు పర్యాటకంగా హొటల్స్ ఏర్పాటుచేయడం, పోలవరం ప్రాజెక్ట్ వద్ద ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు, పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. బట్రస్ డాం పూర్తికి 82 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ప్రాజెక్ట్ అత్యవసర పనులు నిమిత్తం 400 కోట్ల రూపాయలు, భూసేకరణ, పునరావాస కార్యక్రమాలకు అత్యవసరంగా 486 కోట్ల రూపాయలు మొత్తం 886 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని ఇంజనీరింగ్ అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డా. నిమ్మల రామానాయుడు, రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖ మంత్రికొలుసు పార్థసారధి ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, జలవనరుల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశరరావు, ఆర్ అండ్ ఆర్ కమీషనర్ ఎస్.రామసుందర్ రెడ్డి,జెన్కో ఎండి చక్రధరబాబు, శాసన సభ్యులు చిర్రి బాలరాజు, పితాని సత్యనారాయణ, చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, డా.కామినేని శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటి డిఏ ప్రాజెక్ట్ అధికారి ఏ.సింహాచలం, పోలవరం ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ కె. నరసింహమూర్తి, మెగా కంపెనీ డైరెక్టర్ సి.హెచ్. పి.సుబ్బయ్య,ఎం ప్రభృతులు పాల్గొన్నారు.

# 2021 నాటికి భారతలో 2 మిలియన్లకు పైగా అక్రమ వలసదారులు

**- బ్యూరో ఆఫ్ మిస్సింగ్ ఇండివ్యుల్స్ ప్రైవేట్ బిల్లును ప్రతిపాదించిన ఎంపీ**

**- గత పదేళ్లలో 45 శాతం పెరిగిన విదేశీ విద్యార్థులకు రక్షణ కల్పించాలి**



దిల్లీ/ ఏలూరు,మేజర్ న్యూస్: వలసలు,విదేశీయుల బిల్లు 2025 చర్చలో పాల్గొనే అవకాశాన్ని ఇచ్చినందుకు ఎంపీ మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. మన దేశ భద్రతను బలోపేతం చేయడంతో పాటు, వసుదైవ కుటుంబం స్ఫూర్తిని కొనసాగించేందుకు తీసుకున్న పురోగామి నిర్ణయానికి ఎంపీ మహేష్ కుమార్ సంపూర్ణ మద్దతు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తరఫున ఈ బిల్లును తెచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, హెూం మంత్రి అమిత్ షాకి ఎంపీ మహేష్ కుమార్ అభినందనలు తెలిపారు. భారతదేశం ఎప్పుడూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న మత, జాతి, లింగ భేదాలకతీతంగా ప్రజలను స్వాగతించింది.

ఒక దేశంలోకి ప్రవేశించి అక్కడ సమాజంలో భాగమవ్వాలంటే సరైన నియమాలు, ప్రక్రియలు ఉండాలి. అక్రమ వలసలు దేశానికి పెద్ద సమస్యగా మారింది. అంచనాల ప్రకారం గత దశాబ్దంలో భారతదేశంలో అక్రమ వలసదారుల సంఖ్య వార్షికంగా 10–15శాతం పెరిగింది. 2021 నాటికి 2 మిలియన్లకు పైగా అక్రమ వలసదారులు ఉన్నారని నివేదికలు చెబుతున్నాయి,ముఖ్యంగా పొరుగు దేశాల నుండి ఎక్కువ మంది వచ్చారు. ఇది మన వనరులు, మౌలిక సదుపాయాలు, భద్రతా వ్యవస్థపై భారాన్ని పెంచుతుందని ఎంపీ మహేష్ కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

నలందా విశ్వవిద్యాలయం కాలం నుంచే భారత్ ప్రపంచ విద్యా కేంద్రంగా ఉంది. వైద్యశాస్త్రం, ఇంజనీరింగ్, న్యాయశాస్త్రం, తత్వశాస్త్రం, భారతీయ సంస్కృతి, చరిత్ర మొదలైన అంశాలపై ప్రపంచం నలుమూలల నుండి విద్యార్థులు వచ్చి ఇక్కడ అభ్యసించారు. గత 10 ఏళ్లలో విదేశీ విద్యార్థుల సంఖ్య 45శాతం పెరిగింది. ప్రతి ఏడాదికి 160 దేశాల నుండి 50వేల మందికి పైగా విద్యార్థులు భారతదేశంలో చేరుతున్నారు. ఈ పరిస్థితిలో విద్యార్థుల సమాచారాన్ని భద్రంగా ఉంచడానికి తగిన ఏర్పాట్లు చేయాలని ఎంపీ మహేష్ కుమార్ సూచన చేశారు.

# కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి

**మొదటిపేజి తరువాయి**

కొల్లేరు ప్రాంతంలో సుమారు మూడు లక్షల మందికి పైగా ప్రజలు దీర్ఘకాలికంగా జీవనం సాగిస్తున్నారని ఎంపీ తెలిపారు. కొల్లేరు సరస్సు ప్రముఖ పర్యాటక ప్రాంతంగా ఉందని, ఇక్కడికి దేశ విదేశాల నుంచి వచ్చే పక్షులను చూసేందుకు ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఆసక్తి చూపుతారని ఎంపీ ప్రస్తావించారు. కొల్లేరు ప్రాంతానికి హద్దులు నిర్ణయించాలని, ఇటీవల సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలతో నిర్దేశించిన పరిమితులు ఈ ప్రాంత రైతులు,ప్రజలపై తీవ్ర ప్రభావం చూపించిందని, సన్న, చిన్నకారు రైతులు సుమారు 21 వేల ఎకరాల భూములు కోల్పోతున్నారని ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కొల్లేరు ప్రజలు ఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్న విషయాన్ని ఎంపీ ప్రస్తావించారు.

కొల్లేరు సమస్య తరచూ సుప్రీంకోర్టులో విచారణకు వస్తున్నా, ఇక్కడి ప్రజలు, రైతుల వ్యక్తిగత సమస్యలు పరిష్కారం కావడం లేదని ఎంపీ మహేష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.

## పేద కుటుంబానికి డాక్టర్ మనోజ్,కుమార్తె వైష్ణవి వితరణ

**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** పేద కుటుంబాలకు సహాయం చేయడంలో డాక్టర్ అంబుల మనోజ్, మెడిసిన్ చదువుతున్న ఆయన కుమార్తె అంబుల వైష్ణవి ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. గురువారం ఉదయం రాజానగరం గ్రామానికి చెందిన 35 సంవత్సరాల వయసు కలిగిన గుడిశెట్టి రామోజీ అనే వ్యక్తి కొరుగుంటపాలెంలో ఊపిరితిత్తుల వ్యాధితో అకస్మాత్తుగా చనిపోయాడు. ఈ సమాచారం తెలిసి డాక్టర్ మనోజ్ ఆ గ్రామం బాధిత కుటుంబం దగ్గరకు వెళ్లి, మృతి చెందిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించి, అతని భార్య, కుమారుడు, కుమార్తెను పరామర్శించి వారిని ఓదార్చారు. వారి పరిస్థితిని చూసి ఆవేదన చెంది తక్షణ సహాయంగా అంత్యక్రియల కోసంఅంబుల వైష్ణవి పంపిన 5వేల రూపాయలను మృతి చెందిన రామోజీ కుటుంబ సభ్యులకు డాక్టర్ మనోజ్ అందించారు.

## ప్రతి ఒక్క ముస్లింకు మంచి జరగాలి

**మొదటిపేజి తరువాయి**

పర్వదినాల సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ తెలిపారు. శాసన సభ్యులు రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లా డుతూ నెలరోజులు దీక్షలో పవిత్రరంజాన్ మాసాన్ని ఆచరించడం జరుగుతుందని, అల్లా ఆశీస్సులతో ముస్లింలందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నాన న్నారు. అలాగే ముస్లింలకు అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలన్నారు.ఈ సందర్భం గా ముస్లిం సోదరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో హిందూ,ముస్లిం సత్సంబంధాలతో మెలుగుతు న్నారని, ఎల్లప్పుడు ఇలాగే కలిసి ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు స్వీయనియంత్రణతో అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఉపవాస దీక్షను కొనసాగిస్తారన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలని, వ్యాపారాలు మంచిగా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ కార్పొరేషన్ అధికారి ఎన్.ఎస్ కృపా వర్మ, సూపరింటెండెంట్ శేషుమూర్తి,రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు నౌషర్,కార్యదర్శి జాకీర్ ,జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహబూబ్ ఆలీ జానీ,సెక్రటరీ షాబు, నియోజకవర్గం అధ్యక్షులు ఖాలీలు, ఎస్.నసీమా బేగం, ఎండి షబీనా,నసీమా షబీనా ఫిరోజ్, షేక్ రబ్బాని ఆజాహాద్,ఏపిఎస్ఆర్టిసి మాజీ చైర్మన్ మెంటే పార్థసారథి, మాజీ ఏఎంసీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## 73 శాతం పోలవరం పూర్తి

**మొదటిపేజి తరువాయి**

ఆలస్యమవుతుందని పట్టిసీమ ప్రాజెక్టు చేపట్టాం. ఎడమ ప్రధాన కాలువ పనులు కూడా వేగవంతం చేశాం. వైసీపీ హయాంలో జరిగిన తప్పు చరిత్ర క్షమించరాని నేరం. జాతీయ ప్రాజెక్టు ప్రజల ఆస్తిని నాశనం చేసే హక్కు ఎవరికీ లేదు. గత పాలకుల అహంభావం, తెలియనితనం, రాజకీయ వివక్షతో ప్రాజెక్టుకు నష్టం. గతంలో డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్నది కూడా ఎవరికీ తెలియదు. కాఫర్ డ్యామ్ సకాలంలో పనిచేసి ఉంటే ఇంత నష్టం జరిగేది కాదు.

ఊహించని నష్టం జరిగింది. ఐదేళ్లు ఏమీ చేయలేని పరిస్థితి పీపీఏ అథారిటీ, కేంద్ర ప్రభుత్వం ముందే చెప్పినా పట్టించుకోలేదు ఒకసారి ఓట్లేసినందుకు రాష్ట్రానికి జీవనాడి దెబ్బతినే పరిస్థితి పోలవరం విషయంలో నిపుణుల కమిటీ పరిశీలించింది దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ మళ్లీ నిర్మించాలని నిర్ణయం రాజకీయ కక్షతో రివర్స్ టెండర్ల పేరుతో ప్రాజెక్టు పై కక్ష తీర్చుకున్నారు.

డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి రూ.990 కోట్లు ఖర్చవుతోంది 2020లో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు 2027 డిసెంబర్ కు పూర్తయ్యే పరిస్థితి డిసెంబర్ 31 నాటికి డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తాం ఇతర పనులన్నీ డిసెంబర్ 26 నాటికి పూర్తి చేస్తాం ఎడమవైపు అనుసంధానం జూన్ 26 నాటికి పూర్తి చేస్తాం కుడివైపు అనుసంధానాలు చాలా వరకు పూర్తయ్యాయి ఫిబ్రవరి 26 నాటికి ఈసీఆర్ఎఫ్ గ్యాప్–1 డ్యామ్ పూర్తి చేస్తాం 2027 డిసెంబర్ నాటికి ఈసీఆర్ఎఫ్ గ్యాప్–2 డ్యామ్ పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.

# సంసిద్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని ధర్నా.. ఎస్ఎఫ్ఐ



**నరసాపురం,మేజర్‌న్యూస్ :**ఫీజు కట్టలేదని నెపంతో విద్యార్థులను గదిలో బంధించిన సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తల్లితండ్రులు స్కూల్ వద్ద ధర్నా నిర్వహించారు గురువారం జరిగినఈ కార్యక్రమం సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ విద్యార్థుల జీవితాలతో వ్యాపారం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వర్ణాంధ్ర ఇంటర్నేషనల్ స్కూలు పేరుతో ప్రభుత్వ గుర్తింపు ఉండగా సంసిద్ధ పేరుతో అక్రమ పద్ధతుల్లో స్కూలు నిర్వహిస్తూ ఇటు తల్లిదండ్రులని,విద్యార్థుల్ని మోసం చేస్తున్నారన్నారు. ఫీజు బకాయిలు ఉన్న విద్యార్థులను ఒక గదిలో బంధించి తల్లితండ్రులను ఫీజులు చెల్లించాలని తీవ్రమైన ఒత్తిడిని చేస్తున్నారన్నారు. ఫీజులు బకాయి ఉన్న విద్యార్థులను పరీక్షలకు రానివ్వకుండా పాఠాలు బోధించకుండా ఫ్యాన్ కూడా లేని గదిలో నిర్బంధించటం బాలల హక్కులను కాలరాయటమేనన్నారు. ఫీజులు చెల్లించలేని తల్లిదండ్రుల నుండి ఖాళీ చెక్కులపై సంతకులు చేసి ఇవ్వాలని తల్లిదండ్రులను స్కూల్ ప్రిన్సిపల్ ఒత్తిడి చేస్తూ చెక్కులు తీసుకుంటున్నారు అని తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.

విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న సంసిద్ స్కూల్ గుర్తింపును రద్దుచేసి విద్యార్థుల జీవితాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక మండల విద్యాశాఖ అధికారికి జరిగిన విషయాన్ని ఫోన్ ద్వారా తెలియజేసి స్కూలుకి వెంటనే రావాలని డిమాండ్ చేశారు.విద్యాశాఖ అధికారి పి పుష్పరాజ్యం స్కూలుకు చేరుకుని స్కూలు యాజమాన్యం చర్యలని తీవ్రంగా ఖండించి స్కూలుపై శాఖాపరమైన చర్యలను తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుండి రాతపూర్వకమైన ఫిర్యాదు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు జి.శ్రీనివాస్ జి.రాజేష్,ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం చందు,పి ధనంజయ,పి సురేష్,జి ధీరజుతదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ నాయకర్



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :**మెగా తనయుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజుని పురస్కరించుకుని నియోజకవర్గ చిరంజీవి యువత ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద నిర్వహించిన మెగా రక్తదానశిబిరాన్ని శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. గురువారం జరిగిన ఈకార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడు రామ్ చరణ్ అని తన నటనతో నిరూపించుకు న్నారన్నారు. నిరంతరం అభిమానులు చేస్తున్న పలు సమాజ సేవా కార్యక్రమాలను ఆయన కొనియాడారు.అత్యధిక సార్లు రక్తదానం చేసిన వారికి చిరు సత్కారం చేశారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ మాదంశెట్టి కోటేశ్వరరావు, వలవల నాని, బ్లడ్ బ్యాంక్ సమన్వయకర్త ఎనుముల సతీష్, అభిమానులు కోపల్లి శ్రీనివాస్, పోలిశెట్టి సత్తిబాబు, బోయిడి శ్రీనివాస్, అడ్డాల బాబి, దాసరి కృష్ణాజి, దివి సత్యన్, చెన్నం శెట్టి నాగు, బల్ల సత్తిబాబు, గుగ్గిలపు శివరామకృష్ణ, గ్రంధి శ్రీను, పోలిశెట్టి సాంబ,పులపర్తి సుబ్బారావు, పిల్ల శ్రీహరి, మేడిది ప్రభాకర్, దూసనపూడి కోటి, లక్కు బాబి, ముక్కు గిరి, జక్కం చిన్న,అడ్డాల రమేష్,కత్తుల యుగంధర్, మంద గోపి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి రూ.1లక్ష116 విరాళం



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** చిన్న వెంకన్న ఆలయ నిత్య అన్నదాన ట్రస్టుకు గురువారం వారం ఉదయం దుగ్గిరాల వాస్తవ్యులు ఏ విజయకుమార్ రూ.1లక్ష 116లు విరాళాన్ని అందించారు.ముందుగా వారు స్వామి అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించు కున్నారు. అనంతరం ఆలయ ఆఫీసు వద్ద సిబ్బందికి విరాళాన్ని సమర్పించారు. దాతాకు ఆలయ సూపరింటెం డెంట్ హైగ్రీవాచార్యులు బాండుపత్రాలను స్వామివారి ప్రసాదం అందించే అభినందనలు తెలిపారు.

# ఉపాధి మేత?

## సామాజిక తనిఖీల్లో బయటపడ్డ అవినీతి..



**పెదవేగి,మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతంలో పేదలకు ఉపాధి కల్పనకు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పదకం(ఎన్ఆర్జీఎస్) ఎంతగానో దోహదపడుతుంది. కానీ సందట్లో సడేమియాగా ఈ పదకాన్ని కొంతమంది అక్రమార్కులు తమకు అనుకూలంగా మార్చుకుని మేత మేసేస్తున్నారు. పెదవేగి మండలంలో 2023- 24 ఆర్ధిక సంవత్సరంలో రూ.23కోట్ల ఉపాధిపనులు జరిగాయి.ఈ పనులకు సంబందించి వారంరోజులుగా మండలంలోని 30గ్రామాల్లో తనిఖీలు నిర్వహించి పనికి ఎంతమంది వచ్చారు. ఎన్ని మస్తర్లు నమోదు చేశారు. మస్తర్లు వేసిన అందరూ పనికి వచ్చారా, లేదా అని విచారణ జరిపారు. గ్రామాల్లో విచారణ అనంతరం పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మండల స్థాయి సామాజిక తనిఖీ సమావేశంలో గ్రామాల్లో నిర్వహించిన అంశాలను చదివి వినిపించారు. అత్యదిక గ్రామాల్లో ఉపాది పనులు పక్కదారి పట్టినట్లుగా తేల్చారు. భోగాపురంలో 18పాత ఇళ్లను కొత్తగా కట్టినట్లుగా' చూపించి, రూ.3లక్షలు చెల్లింపులు చేశారు. రూ.9లక్షలకు సంబందించిన మస్తర్లపై వేతనదారులు కాకుండా మేట్ ఒక్కరే సంతకాలు చేశారు. ఇదే విషయాన్ని ఫీల్డ్ అసిస్టెంట్ ఒప్పుకోవడం గమనార్హం.

లక్ష్మీపురంలో పనికి వెళ్లని వ్యక్తులు, గ్రామంలోని వారి పేర్లతో బినామీ మస్తర్లు వేసి ఆ సొమ్మును లాగేసుకున్నారు. చెరువులో పని చేయకుండా చేసినట్లుగా రికార్డు చేసి, రూ.10లక్షలు కాజేశారు. మరో విశేషమేమంటే తాళ్లగోకవరంలోనైతే ఏకంగా చనిపోయిన 14మందిని పనికి వచ్చినట్లుగా మస్తరువేసి,సొమ్ముకూడా చెల్లించేశారు. చాలాగ్రామాల్లో నిధులు లక్షల్లో స్వాహాచేశారు. పక్కదారి పట్టిన నిధులను బాధ్యులనుంచి తిరిగి రాబడతామని అదికారులు తెలిపారు. ఈసామాజిక తనిఖీ కార్యక్రమంలో విజిలెన్స్ ఏపీడీ పురుపోత్తం, సామాజిక తనిఖీ బృందం ఎస్ఆర్పీ సూర్య,ఎంపీడీవో పి.శ్రీనివాస్, ఏపీవో హేమలత.. ఎస్ఆర్రిజీఎస్ బృందం పాల్గొన్నారు.

## బిసి రుణాల ఎంపికకు అభ్యర్థులు హాజరు





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ముదినేపల్లి మండలంలో బిసి , ఇబిసి , కాపు కార్పొరేషన్ల ద్వారా వివిధ యూనిట్లకు రుణాలు మంజూరుకు బ్యాంకర్ల సమక్షంలో మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా 1074 మంది అర్జీలు పెట్టుకున్నారు. రెండు రోజుల పాటు జరిగే ఇంటర్వ్యూలకు ఎస్బిఐ,సప్తగిరి ,ఇండియన్ బ్యాంక్,యూనియన్ బ్యాంక్ సిబ్బంది ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నారు. తొలిరోజు కొర్రగుంటపాలెం, కోడూరు,కోమర్రు, కాకరవాడ, అల్లూరు, బొమ్మినంపాడు, చేవూరు,చిగురుకోట చినకామనపూడి, చినపాల పర్రు ,దాకరం, దేవపూడి, దేవరం, ఈడేపల్లి,గురజ గ్రామాల నుండి అభ్యర్థులు హాజరయ్యారు. అభ్యర్థుల నుండి విద్యార్హత, కుల ధ్రువీకరణ వివిధ వివరాల పత్రాలను సేకరించారు. ఎంపీడీవో వైరామకృష్ణ,బ్యాంకు మేనేజర్లు , సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్న వెంకన్న స్వామికి 4.32 సెంట్లు భూమి దానం ఇచ్చిన హైదరాబాద్ వాసి



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రముఖమైన పుణ్యక్షేత్రాలు ఒకటిగా పేరుగాంచిన చిన్న తిరుపతి శ్రీ వెంకటేశ్వర దేవస్థానముకు బుధవారం ఉదయం హైదరాబాద్ వాస్తవ్యులు కాకుమాను కోటేశ్వరరావు తండ్రి అంకినీడు ద్వారకాపురం మండలం సత్తనగూడెం గ్రామంలో ఉన్నా ఆర్ఎస్ నెంబర్ 38/1 4.32సెంట్లు భూమిని భీమడోలు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పేరు న రిజిస్ట్రేషన్ చేసి దేవాలయ ఈవో ఎన్‌విఎస్ఎన్ మూర్తి అప్పగించారు. ఆయనకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి ముఖమండపంలో ఆలయ పేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను అందించారు. ఈవో ఎన్‌విఎస్ ఎన్ మూర్తి స్వామి వారి చిత్రపటాన్ని అందించారు. దాత కోరిక మేరకు స్వామి వారి ఉపాలయమైన కొండమల్లేశ్వర స్వామి దేవస్థానము జరుగు రుద్రాభిషేకం,ఆరుద్ర కళ్యాణం చేయించమని కోరారు.

## సిహెచ్ పోతేపల్లిలో జరిగిన బహిరంగ సిలువ మార్గం



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:**మండలంలోని సిహెచ్ పోతేపల్లి గ్రామంలో బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు గ్రామంలోని పురవీధుల్లో బహిరంగ సిలువ మార్గాన్ని రాళ్లకుంట విచారణ గురువులు ఇ జీవరత్నం ఆధ్వర్యంలో ఆధ్యాత్మికంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫాదర్ మాట్లాడుతు మానవాళి పాప పరిహారార్థమే ఏసుప్రభు పరలోకాన్ని వీడి భూమి మీదకు వచ్చి సిలువ ను మోసి తన రక్తం చిందించి ప్రాణాలు సమర్పించారని సందేశాన్ని ఇచ్చారు.అలాగే ప్రజలు ఈ 40 రోజులు ఉపవాస దీక్షలతో అనుదినము క్రీస్తు సిలువ శ్రమలలో పాలు పంచుకొని దైవకార్యాలు, దాన ధర్మలు చెయ్యాలని ప్రజలు కు దైవ సందేశం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపదేసులు,సంఘ పెద్దలు,మరియదళ స్త్రీలు,మద్దులగూడెం, కోడిగూడెం,వెంకటకృష్ణ పురం, దొరసానిపాడు,సాయన్నపాలెం గ్రామాల నుండి దీక్ష సహోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించాలి

– ఏర్పాట్లు చేయాలని జేసి రాహుల్ కుమార్ ఆదేశం



భీమవరం,మేజర్‌న్యూస్: ఉగాది వేడుకల నిర్వహణపై తమ ఛాంబర్ నందు వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. రాష్ట్రప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈనెల 30వ తేదీన ఉగాది వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలుగువారి సంప్రదాయం ఉట్టిపడే విధంగా మామిడాకుల తోరణాలు, అరటి చెట్లతో అలంకరణలు చేయాలని సూచించారు. ఉగాది పంచాంగ శ్రవణం, వేదాశీర్వచనం, ఉగాది పచ్చడి, ప్రసాదాల ఏర్పాటు, వేదిక అలంకరణ బాధ్యతలను, వేదికపై బ్యాక్ డ్రాప్ ఏర్పాటును దేవాదాయశాఖ నిర్వహించాలని ఆదేశించారు. సౌండ్ సిస్టమ్, లైవ్ స్ట్రీమింగ్ ఏర్పాటును సమాచార పౌర సంబంధాల శాఖను పర్యవేక్షించాలని సూచించారు. అతిథులకు ఆహ్వానం, ఇతర ప్రోటోకాల్ బాధ్యతలను ఆర్‌డిఓకు పర్యవేక్షించాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణను డి ఈ ఓ కు అప్పగించారు. విధులను అన్ని శాఖలు సమర్థవంతంగా నిర్వహించి, వేడుకలను విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కోరారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు,దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ టి.వి.సుబ్బారావు డిపిఆర్ టి.నాగేశ్వరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, సిపిఓ కె.శ్రీనివాసరావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.ఎం.మురళీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్ర రెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అప్పల నాయుడు



తిరుపతి/ఏలూరు,మేజర్ న్యూస్: ఎంతో ప్రసిద్ధి గాంచిన తిరుపతి లో వెలసిన కలియుగ దైవం, శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని గురువారం ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు సకుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా పరిపాలన కొనసాగిస్తుందని,ఆ స్వామి వారి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఈ సందర్భంగా ఆయన ప్రార్థించారు. అనంతరం శ్రీ స్వామి వారి సన్నిధిలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వేదపండి తులు ఆలయ మర్యాదలతో ఆశీర్వచనం అందజేశారు.

## మల్లవరం ఉప సర్పంచ్‌గా ఆదిశేషు



నరసాపురం రూరల్, మేజర్ న్యూస్: మండలంలోని మల్లవరం గ్రామపం చాయతీ ఉప సర్పంచ్‌గా పులకండం ఆది విష్ణు శేషు ఎన్నికయ్యారు. ఇప్పటివరకు ఉప సర్పంచ్‌గా పనిచేసిన ఏలూరి సతీష్ రాజీనామా చేయడంతో ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు గురువారం ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల అధికారిగా పంచాయతీల విస్తరణ అధికారి కాకర్లమూడి నాగేంద్ర కుమార్ వ్యవహరించారు. మొత్తం పదిమంది పంచాయతీ సభ్యులు కాగా ఒకరు స్థానికంగా లేరు. 9 మందిలో ఆరుగురు ఆదిశేష కు మద్దతు ప్రకటించడంతో ఉప సర్పంచ్‌గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించి, పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంది సుజాత, కార్యదర్శి గంగాధర్, తదితరులు పాల్గొనగా ఆదిశేషును సంది నరసింహారావు తదితరులు అభినందించారు.

## నేడు కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

ఏలూరు,మేజర్ న్యూస్: ఈ నెల 28వ తేది శుక్రవారం ఏలూరు 1వ పట్టణం కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో 11కెవి కొత్త వెంకన్నట్యాంక్ లైన్ వార్షిక మరమత్తుల నిమిత్తం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపదల చేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ తెలిపారు.ఈ సమయంలో కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో గల కత్తేపువీధి, పిచుకగుంట సెంటర్, చిన్న జెండా సెంటర్,వెంకన్నచెరువు రోడ్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కనుక వినియోగదారులు సహకరించవలసినదిగా అంబేద్కర్ కోరారు.

## నేటికి వైస్ ఎంపిపి ఎన్నిక వాయిదా

కైకలూరు,మేజర్ న్యూస్: కైకలూరు వైస్ ఎంపీపీ ఎన్నికకు సంబంధించి గురువారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కేవలం 9మంది ఎంపీటీసీలు మాత్రమే హాజరయ్యారు.

ఎన్నికకు అవసరమైన కోరం లేకపోవడంతో ఈ నెల 28వ శుక్రవారంకు వాయిదా పడిందని ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్ తెలిపారు. ఎన్నిక నిర్వహణకు సంబంధించి ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు లేదా ఫిర్యాదులు అందలేదని, సమావేశానికి సంబంధించి కార్యకలాపాలు ప్రశాంతంగా జరిగాయన్నారు. తిరిగి ఈ నెల 28వ తేదీ ఉదయం 11 గంటలకు ఎన్నికల ప్రక్రియ తిరిగి ప్రారంభమవుతుందని ఎన్నికల ప్రిసైడింగ్ ఆఫీసర్ ,ఏలూరు ఆర్డీవో తెలియజేసారు.

# మాదకద్రవ్యాల వినియోగంతో ఆర్థిక,ఆరోగ్యపరమైన నష్టాలు




ఏలూరు,మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగ నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు అధ్యక్షత వహించి విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ నేటి సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం పెద్ద సమస్యగా తయారైందన్నారు. ఈసమస్యపై విద్యార్థుల కు అవగాహన కలిగించడానికి ప్రభుత్వ ఆదేశాను సారం ఈగల్ క్లబ్‌ను స్థాపించడం జరిగిందన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఈగల్ సెల్ జిల్లా ఇన్చార్జ్ బి ఉదయభాస్కర్ మాట్లాడుతూ మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడానికి పునాదిగా ఈగల్ క్లబ్‌ను పేర్కొన్నారు. ముందుగా విద్యార్థులు ఈ దుర్వ్యసనాలకులోనవడం వల్ల కలిగే ఇబ్బందులను, కష్టనష్టాలను వివరించారు. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా జరిగే నష్టాలను పేర్కొన్నారు. అవగాహన అన్ని సమస్యలకు పరిష్కారం అని చెప్పారు. సమాజంలో ఎక్కడైనా మాదకద్రవ్యాల వినియోగం గమనిస్తే 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కి తెలియజేయవలసిందిగా పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్‌కే అజయ్ కుమార్,ఈగల్ క్లబ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్స్ వి.వెంకట్రావు,ఎస్ పరమేశ,అధ్యాపకులు డాక్టర్ ఎం.రాంబాబు,కే రమేష్, టీవీఎస్ పద్మావతి,డాక్టర్ విజయ కుమార్, డాక్టర్ పిఆర్ కావ్య శ్రీ,ఎస్ సుస్మలత,డి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి గోశాలలో గోదానము నిలిపివేత





ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: చిన్న వెంకన్న ఆలయ గోశాలకు గోవులను పెంపకమునకు గోదానముగా ఇచ్చు పథకమును తాత్కాలికంగా నిలిపివేసినట్లు ఆలయ ఈఓ ఎన్‌వివిఎస్‌ఎన్ మూర్తి తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా గోవులకు లంపి స్కిన్ వ్యాధి వేగముగా వ్యాపించడం వలన వైద్య నిపుణులు సూచనల మేరకు భక్తుల నుండి ఇచ్చు గోవులను దూడలను ది1:4: 2025 తేదీ నుండి తాత్కాలింగా నిలుపుదల చేసినట్లు తెలిపారు.అంటువ్యాధి తగ్గిన తదుపరి గోవులను తీసుకొనబడునని తెలియజేశారు. భక్తులు గమనించగలరు.మరలా తీసుకొను ప్రక్రియ ప్రకటన ద్వారా తెలియజేస్తామని తెలిపారు.

## ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు



ఇరగవరం,మేజర్ న్యూస్ : ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందేలా చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ. శ్రీనివాస్ చెప్పారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జి.యస్.డబ్ల్యు.యస్ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. సర్వేలు,కేవైసి తదితర పనులను త్వరగా పూర్తిచేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఈ.ఒ.ఆర్.డి నర్సింహామూర్తి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## దొరసానిపాడులో కొత్త సీసీ రోడ్లు నిర్మాణం



ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్ :మండలంలోని దొరసానిపాడు గ్రామంలో గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు, మండల అధ్యక్షులు లంక సత్తిపండు, ఆదేశాలతో గ్రామ కమిటీ అధ్యక్షులు మద్దిపాటి రత్నాజి ఆధ్వర్యంలో నూతన సీసీరోడ్లకు శంకుస్థాపన కార్యక్రమాన్ని కూటమి నాయకులు,కార్యకర్తలు కలిసి నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలో గ్రామము అభివృద్ధి పదములు నడిపించడం ఎంతో హర్షించ తగ్గ విషయమని వారు కొనియాడారు.

## కొత్తపాడు ఉపసర్పంచ్ ఎం.విజయ ఏకగ్రీవ ఎన్నిక



ఇరగవరం మేజర్ న్యూస్ : మండలంలోని కొత్తపాడు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ పదవి ఖాళీ అయినందున ఎన్నికలు నిర్వహించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, (ఈ.ఒ. పి.ఆర్.డి) నర్సింహా మూర్తి చెప్పారు. ఈ ఎన్నికకు ఒకేఒక్కరు నామినేషన్ వేసినందున వైసిపి బలపరిచిన మండపాక విజయ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు చెప్పారు. ఈ ఎన్నిక ప్రక్రియలో సర్పంచ్ బొక్కా లక్ష్మి శ్రీనివాస్, కార్యదర్శి, పంచాయతీవార్డు సభ్యులు పాల్గొన్నారు.మండలంలో 19 గ్రామాల్లో ఉపాధిహామి పథకంలో 604 మంది కూలీలు హాజరైనట్లు చెప్పారు.

# ఎన్ఆర్‌పి అగ్రహారం ఉప సర్పంచ్‌గా సత్యనారాయణ ఏకగ్రీవ ఎన్నిక





**ఉండి,మేజర్ న్యూస్ :** ఉండి మండలం ఎన్ ఆర్ పి అగ్రహారం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా టిడిపి సీనియర్ నాయకుడు ముగ్గళ్ళ సత్యనారాయణ (సత్తిబాబు) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఈవోపీఆర్డి చల్లా వెంకట సుదర్శన్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ పి అగ్రహారం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గా ఎన్నికైన సత్యనారాయణ మాట్లాడుతూ. డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణం రాజు ఆశీస్సులతో గ్రామ సర్పంచ్ సురవరపు కనకదుర్గ వెంకటాచార్యులు, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ల సహకారంతో తాను ఉప సర్పంచ్ గా ఏకగ్రీవం కావడం జరిగిందని వారు తెలియజేశారు. ఎన్ ఆర్ పి అగ్రహారం గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు ఆశీస్సులతో అందరినీ కలుపుకొని వెళుతూ శక్తి వంచన లేకుండా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. నాకు సహకరించిన గ్రామ సర్పంచికి టిడిపి నాయకులకు వార్డు సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురవరపు కనకదుర్గ వెంకటాచార్యులు, గ్రామ కార్యదర్శి జెవిటి నాయుడు, గ్రామపంచాయతీ బోర్డు మెంబర్లు, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు దూసనపూడి రాంబాబు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర వెంకన్న, నీటి సంఘం ఉపాధ్యక్షులు మంతెన సాయిలచ్చిరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేరిచర్ల బాలరాజు, కందుల రాధా బలరాం, పాకలపాటి రామరాజు, గురుగుబిల్లి వెంకట సత్యనారాయణ,గురువు బెల్లి బాబురావు, బురిడి సురేష్ బాబు మునుకోలుఆనందరావు,నాయకులుకార్యకర్తలుఅభిమానులు పాల్గొన్నారు.

# మీడియా వ్యక్తులపై దాడి అమానుషం

**- గాయపడిన విలేకరి కిషోర్ - ఖండించిన ఏపీడబ్ల్యూజే**



**కైకలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక వైస్ ఎంపీపీ ఉప ఎన్నికలు రసవత్తంగా మారాయి, ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో భవ్యన్యూస్,విలేఖరి కిషోర్‌పై దాడి అమానుషం కైకలూరు మండలంలో వైస్ ఎంపీపీ ఎన్నికల్లో ఉద్రిక్త పరిస్థితులకి దారితీసింది.

వైయస్‌ఆర్సీపీకి చెందిన భుజబల పట్నం గ్రామ ఎంపీటీసీ పెనుమచ్చ సూర్యనారాయణ రాజుని నిర్బంధించారని తెలుసుకొని వైయస్సార్సీపి నియోజకవర్గ ఇన్చార్జ్, జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు భుజబలపట్నం వెళ్లారు. ఆ సమయంలో కూటమి నేతలు ఎంపీటీసీ తీసుకు వెళుతుండగా ఆ దృశ్యాలను భవ్య న్యూస్ రిపోర్టర్ కోరేళ్ళ కిషోర్ చిత్రీకరించాడు. ఆ సమయంలో కూటమి చెందిన దాదాపు 30 మంది అతనిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. సమీపంలోని సాక్షి ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ శ్రీనివాసరావు సెల్ తీసుకుని తిరిగి ఇచ్చారు.

తీవ్ర గాయాలు అయినా కిషోర్‌ని కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. రిపోర్టర్‌పై దాడినని ఏపీడబ్ల్యూజే తీవ్రంగా ఖండిస్తోంది. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తుంది. కైకలూరు మీడియా సోదరులు నిరసన తెలియజేస్తూ దోషులను శిక్షించాలని ఆందోళన చేశారు.

## శ్రీ కాళహస్తీశ్వరుని దేవాలయాన్ని దర్శించుకున్న అప్పల నాయుడు



**శ్రీ కాళహస్తి /ఏలూరు,మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో ఉన్న శ్రీ కాళహస్తిలో వెలసిన కలియుగ దైవం, శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానాన్ని గురువారం ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్జి రెడ్డి అప్పల నాయుడు సకుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దిగ్విజయంగాపరిపాలన కొనసాగిస్తుందని, ఆ స్వామి వారి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఈ సందర్భంగా ఆయన ప్రార్థించారు. అనంతరం శ్రీ స్వామి వారి సన్నిధిలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వేదపండితులు ఆలయ మర్యాదలతో ఆశీర్వచనం అందజేశారు.

# ఉప సర్పంచ్ సత్యన్నారాయణను అభినందించిన టిడిపి నేతలు





**ఉండి,మేజర్‌న్యూస్ :** ఉండి ఎమ్మెల్యే,డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు ఆశీస్సులతో ఉండి మండలం ఎన్ఆర్‌పి అగ్రహారం గ్రామ పంచాయతీ ఉపసర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన ముగ్గుళ్ళ సత్యనారాయణకు(సత్తిబాబు) పలువురు టిడిపి నాయకులు అభినందనలు తెలియజేస్తూ శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా పలువురు టిడిపి నేతలు మాట్లాడుతూ ఎన్ఆర్‌పి అగ్రహారం ఉప సర్పంచ్‌గా ఎన్నిక కాబడిన సత్తిబాబు తెలుగుదేశం పార్టీలో మంచి క్రమశిక్షణ గల నాయకుడని అటువంటి వ్యక్తికి ఉప సర్పంచ్ పదవి రావడం చాలా ఆనందదాయకమని ఎన్ ఆర్ పి అగ్రహారం గ్రామ అభివృద్ధికి అందర్నీ కలుపుకొని పోతూ కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. పార్టీలో కష్టపడి పనిచేస్తూ క్రమశిక్షణ కలిగిన వ్యక్తులకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందని వారు అన్నారు. అనంతరం ఉప సర్పంచ్ సత్తిబాబు మాట్లాడుతూ తనకు సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు, పంచాయతీ సభ్యులకు తనకు అభినందనలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిసంఘం ఉపాధ్యక్షుడు మంతెన సాయిలచ్చిరాజు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర వెంకన్న,ఎన్ఆర్ పి అగ్రహారం గ్రామ పార్టీ అధ్యక్షుడు దూసనపూడి రాంబాబు,వాండ్రం గ్రామపార్టీ అధ్యక్షుడు కందులరాధ బలరామ్, సీనియర్ నాయకులు సురవరపు వెంకటా చార్యులు, పాకలపాటి రామరాజు,గురుడుబెల్లి వెంకట సత్యనారాయణ,బురిడి సురేష్‌బాబు పాలపర్తి బాలాజీ,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని సత్తిబాబుకు అభినందనలు తెలియజేశారు.

## తాబేళ్లను సముద్రంలోకి వదిలిన విద్యార్థులు



**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలోని పీఎం లంక సముద్రంలోకి చిన మైన వానిలంక హేచరీలో జన్మించిన 20 తాబేలు పిల్లలను ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో సముద్రంలోకి వదిలారు. ఇటీవల తాబేళ్ల సంరక్షణ కోసం ప్రభుత్వం హేచరీ ఏర్పాటు చేసింది. ఈ హేచరీలో కొన్ని తాబేళ్లను ఉంచారు. గురువారం నాటికి 20 పిల్లలకు జన్మనివ్వడంతో వాటిని సముద్రంలోకి వదిలారు. నరసాపురం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సురేష్ కుమార్, బీట్ ఆఫీసర్ రాంప్రసాద్, హేచరీ నిర్వాహకుల సమక్షంలో సముద్రంలోకి వదిలారు. ఈ కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయులు ఎన్‌వి సత్యనారాయణ, ఉపాధ్యాయులు రవీంద్రరాజు, కుమారస్వామి విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన శ్యామ్ చంద్ర శేషు



**పోలవరం,మేజర్‌న్యూస్:** పోలవరం ప్రాజెక్టును సందర్శించడానికి గురువారం వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

**- క్రైస్తవ నాయకుల డిమాండ్**

**: తాహసిల్దార్‌కు వినతి పత్రం అందజేత**




**ఉండి,మేజర్ న్యూస్ :** రాజమండ్రి సమీప ప్రాంతంలో ప్రమాదంలో మరణించిన పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతి పై తమకు అనేక అనుమానాలు ఉన్నాయని,సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ క్రైస్తవ నాయకులు ఉండి తాహసిల్దార్ కె.నాగార్జునకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మత్తే రాజ్ కుమార్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ కుమార్ ను కొంతమంది వ్యక్తులు గత కొంతకాలంగా బెదిరిస్తున్నారని ఆ వ్యక్తుల వల్ల తనకు ప్రాణహాని ఉందని ఆయన మిత్రులు వద్ద చర్చించడం జరిగిందని తెలిపారు. ప్రవీణ్ కుమార్ ను హత్య చేసి ప్రమాదంగా చిత్రీకరించారని పాస్టర్ ప్రవీణ్ మృతిపై క్రైస్తవ నాయకులకు క్రైస్తవులకు అనేక అనుమానాలు ఉన్నాయని వాటిపై సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకుని ప్రవీణ్ కుమార్ కుటుంబ సభ్యులకు, క్రైస్తవ సమాజానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా పాస్టర్ల పైన క్రైస్తవ నాయకుల పైన క్రైస్తవుల పైన అనేక విధాలుగా దాడులు చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని వాపోయారు. ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించి క్రైస్తవ సమాజానికి భరోసా కల్పించవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉండి మండల ఏఐసిఎఫ్ అధ్యక్షుడు గొల్ల దానియేలు, ఉండి మండల యూపీఎఫ్ అధ్యక్షుడు లాజరస్, ఎఫ్ ఎఫ్ సి ఏ అధ్యక్షుడు డేవిడ్ రాజు, పాస్టర్ జాకబ్ నాయకులు పాల్గొని పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని నినాదాలు చేశారు.

# అభివృద్దే లక్ష్యంగా కృషి : ఎమ్మెల్యే 'పులపర్తి'





**– భీమవరంలో సుమారు రూ.1 కోటితో పనులకు శంకుస్థాపన**

**భీమవరం,మేజర్ న్యూస్:** భీమవరం నియోజక వర్గం అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు.

భీమవరం పట్టణంలోని 5 వార్డులలో సుమారు రూ.1 కోటి 2 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయినేజీలకు గురువారం ఎమ్మెల్యే అంజిబాబు,రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి శంకుస్థాపనలు చేశారు. ముందుగా 34వ వార్డులో రూ 19 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్, 35వ వార్డు వంశీకృష్ణ నగర్లో 29.2 లక్షలతో సీసీ డ్రైన్,36వ వార్డులో రూ 10 లక్షలతో సీసీ రోడ్డు, 37వ వార్డులో రూ 34 లక్షలతో సీసీ రోడ్డు, సీసీ డ్రెయిన్,39వ వార్డు బైపాస్ రోడ్డులో రూ 10.10 లక్షలతో బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే అంజిబాబు శంకుస్థాపన చేశారు.పట్టణంలోని అన్ని వార్డులోను సీసీ రోడ్లు, డ్రెయిన్లు అభివృద్ధి చేస్తున్నామని,మోడరన్ నియోజక వర్గంగా భీమవరాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు, వార్డు పెద్దలు,ఇన్ ఛార్జ్లు,కార్యకర్తలు, అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# గొరగనమూడి ఉప సర్పంచ్‌గా దిడ్ల విమల ఏకగ్రీవ ఎన్నిక



**పాలకోడెరు,మేజర్ న్యూస్,** పాలకోడేరు మండలం గొరగనమూడి లో గురువారం జరిగిన ఎన్నికల్లో గ్రామ ఉప సర్పంచ్ గా తెలుగుదేశం బలపరిచిన దిడ్ల విమల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పంచాయతీ ఎన్నికల సమయంలో వివిధ వర్గాల మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా ఈమె ఎన్నికయ్యారు. ఇప్పటివరకు ఉప సర్పంచ్‌గా వున్న గూడూరి రామాంజనేయులు రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అవసరమైంది. ఎన్నికైన విమల మాట్లాడుతూ పంచాయతీ బోర్డ్‌కు సహకరిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల అధికారిగా.ఇఓపిఆర్ డి రాంప్రసాద్ వ్యవహా రించగాఉప సర్పంచ్‌గా ఎన్నికైన దీడ్ల విమలను గ్రామ సర్పంచ్.గొట్టుముక్కల వెంకట శివరామరాజు పంచాయతీ పాలక వర్గ సభ్యులుఅభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరళ వార్డుమెంబరులు ఉపసర్పంచ్ భర్త దిడ్ల రవి పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్లో కుష్టు రోగులకు చెప్పులు,పండ్లు పంపిణీ



**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ ఆస్పుటల్ నందు రూమ్ నెంబర్ 16 కుష్టు వ్యాధి లెప్రసీ వ్యాధిగ్రస్తులకు మాతృదేవో సేవ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో వాసవి సుబ్బారావు సీతారాజ్యలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో లెప్రసీ వ్యాధిగ్రస్తులకు చెప్పులు ఫ్రూట్స్ న్యూట్రిషన్ బిస్కెట్‌లు ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లోవాసవి సుబ్బారావు,వాసవి రాజ్యలక్ష్మి, వేమా హరినారాయణ, కూచిపూడి సత్యనారాయణ, స్టేట్ కోఆర్డినేటర్ మామిడి రాధిక,ప్రాజెక్ట్ అసోసియేట్ అబ్దుల్ వహీద్ భాషా,హెచ్. ఈ.ఓ.,కె.సత్యా నందం,ఓపి పి.టి.,పికె.కౌసలా,ఓఆర్ డబ్ల్యు బీరపోస రాణి,పిసిఏ, మాస బత్తుల రాజేశ్వరి అధిక సంఖ్యలో రోగులు,బంధువులు పాల్గొన్నారు.

## కౌలు రైతు చెన్నారావు కుటుంబాన్ని ఆదుకోవాలి

**– కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమలయ్య**



**టి.నరసాపురం,మేజర్ న్యూస్ :** కౌలు రైతు చెన్నారావు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.టి నరసాపురం పంచాయితీలోని ముత్యాలం పేటలో ఇటీవల కౌలు వ్యవసాయం చేసి అప్పులపాలై చేసిన అప్పులు తీర్చలేక పురుగుల మందు త్రాగి ఆత్మ హత్య చేసుకున్న గుర్రం చెన్నారావు కుటుంబ సభ్యులను గురువారం ఓదార్చి,ధైర్యం చెప్పి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నారావు కుటుంబానికి ప్రభుత్వం 10లక్షలు ఎక్స్ గ్రేషియ ప్రకటించాలని, వ్యవసాయ అప్పులన్నీ రద్దు చేయాలని, అప్పుల వేధింపుదారులపై చర్యలు చేపట్టాలని,తక్షణమే ప్రభుత్వం 3 సెంట్లు స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించాలని, చెన్నారావు ఇద్దరు పిల్లలను గురుకుల పాఠశాలలో చేర్పించి ఉన్నత విద్య వరకు చదివించాలని, చెన్నారావు భార్య ప్రభావతికి వితంతువు పించను ఇచ్చి జీవనోపాధి కల్పించడానికి చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంతా కృష్ణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుల్లూరి సోమశేఖర్,జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల గుర్వయ్య,జిల్లా కౌన్సిల్ మెంబర్లు బి ఎన్ సాగర్,టి.బాబు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన మేడపాడు ఎంపీటీసీ కనకదుర్గ



**యలమంచిలి,మేజర్‌న్యూస్:** ఎలమంచిలి మండలం ఎంపీపీ పదవి కోసం ఏనుగు వానిలంకకు చెందిన వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ వినుకొండ కనకదుర్గ, మేడపాడు వైసిపి పార్టీకి చెందిన ఎంపీటీసీ దేగల సూర్యప్రభ పోటీ పడతారని అనుకున్న తరుణంలో,సీన్ మారింది జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు అత్యంత సన్నిహితుడైన ఏఎంసీ మాజీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు వ్యూహం రచన చేసి దేగల సూర్యప్రభ ను తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించి,కండువా మార్చేశారు.

మిగిలిన వైసీపీ ఎంపీటీసీలను ఒక్కొక్కరిని తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడానికి పైరవీలు చేస్తూ ఎంపీటీసీలను కొనుగోలు చేసే దిశగా రాజకీయాలు జరుగుతున్నాయని బోగట్ట, గురువారం జరగవలసిన ఎన్నికలు కుంటి సాకులు చెప్పి తెలుగుదేశం పార్టీ వాయిదాలు వేయించారు. శుక్రవారం ఎన్నిక జరిగే అవకాశాలు కనిపించడం లేదని కొందరు వ్యాఖ్యానించారు.

## ఘనంగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ జన్మదిన వేడుకలు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** మెగాస్టార్ చిరంజీవి తనయుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ జన్మదిన వేడుకలు పాలకొల్లు పట్టణ చిరు,పవన్ యువత ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పూలపల్లి లోని సివిఎన్ఆర్,ఎల్ ఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే వృద్ధుల ఆశ్రమంలో రామ్ చరణ్ బర్త్ డే కేక్ కట్ చేసి వృద్ధులకు ఫ్రూట్స్ బిస్కెట్స్ పంపిణీ చేసి అనంతరం వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. రాష్ట్ర చిరంజీవి యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తులా రామలింగేశ్వర రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు శిడగంసురేంద్ర చిరంజీవి యువత ఆచంట చరణ్ దీపు, రామాయణం మణికంఠ,సాధనాల దుర్గబాబు,బిట్టా లక్ష్మీనారాయణ,చేబ్రోలు కృష్ణమోహన్,కొమ్ముల దినేష్,విన్నకోట గోపి,సాంబ, కోట్ల నవీన్,పినిశెట్టి శ్రీను,రాపాక నందియ్య,మల్లిపూడి జగదీష్, భాను,సాయి తదితరులు పాల్గొన్నారు,

## యలమంచిలి ఎంపీపీ ఎన్నిక వాయిదా



**యలమంచిలి,మేజర్ న్యూస్:** ఎలమంచిలి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఎన్నికపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. భద్రతా పరంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేసి,144 సెక్షన్ అమలు చేశారు. ఎంపీటీసీలకు గురువారం ఉదయం 11 గంటలకు కార్యాలయంలోకి ప్రవేశం కల్పించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మొత్తం 17 మంది ఎంపీటీసీల్లో 13 మంది వైసీపీకి, 3 మంది టీడీపీకి,1జనసేనకు చెందిన వారు ఉన్నారు. ఎంపీటీసీ లను కార్యాలయంలోకి అనుమతించే ముందు వారి ఐడి కార్డులను పోలీసులు నిర్ధారించారు.ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రొసీడింగ్ అధికారి కొంతమంది ఎంపీటీసీలకు బెదిరింపులకు పాల్పడుతూ ఫోన్లు వస్తున్నాయని ఫిర్యాదు చేశారు. ఈ గందరగోళ పరిస్థితుల నేపథ్యంలో ఎన్నికను శుక్రవారం 11కి వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.తెలుగుదేశం పార్టీ ఎంపీపీ కైవసం చేసుకోవడం కోసం వ్యూహరచన చేస్తున్నట్లు తెలిసింది.

## జాతీయ స్థాయి ఫోటోగ్రఫీలో స్వర్ణాంధ్ర విద్యార్థికి అవార్డు



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్:** మండలంలోని సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో బీటెక్ ఫైనల్ ఇయర్ ఈసీఐ బ్రాంచ్ చదువుతున్న గెడ్డం చినబాబు జాతీయ స్థాయి ఫోటోగ్రఫీలో అవార్డు సంపాదించారు. తాడేపల్లిగూడెం లోని వాసవి ఇంజనీరింగ్ విద్యాసంస్థలో టెక్ ఈ పోరియా పోటీలో క్లిక్ అండ్ ఫ్లిక్ క్యాప్చర్ ద ఈపోరియా విభాగాలలో ఆన్లైన్ పద్ధతి ద్వారా అవార్డు పొందారు.35మంది పాల్గొన్న ఈ పోటీలలో స్వర్ణాంధ్ర విద్యార్థి అవార్డు సాధించడం పట్ల యాజ మాన్యం అభినందించింది. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యా సంస్థల చైర్మన్ కె వి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, వైస్ ప్రిన్సిపాల్ గోపీచంద్,హెచ్వోడి సుబ్రహ్మణ్యేశ్వర రావు తదితరులు చినబాబును అభినందించారు.

# పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు వదిలేలోపే పునరావాసం పూర్తి











**2027 నవంబర్ నాటికి పునరావాసం, డిసెంబర్ నాటికి ప్రాజెక్టు పూర్తి చేస్తాం**

**రూ.829 కోట్లు నేరుగా నిర్వాసితుల అకౌంట్లో జమ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిది**

**పోలవరం నిర్వాసితులతో ముఖాముఖిలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**పోలవరం,మేజర్‌న్యూస్ :**పోలవరం ప్రాజెక్టు ఏపీకి జీవనాడి. ప్రాజెక్టుకోసం సర్వంత్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు విడిచి పెట్టకముందే నిర్వాసితులందరికీ పునరావాసం పూర్తి చేస్తాం.ఆతర్వాతనే ప్రాజెక్టును ప్రారంభిస్తాం.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు గురువారం ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు.అనంతరం నిర్వాసితులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు.

**ఖర్చుచేసే ప్రతిపైసా నిర్వాసితులకే చెందాలి..**

2014లో మేము అధికారంలోకి రాకముందు నిర్వాసితులకు చాలా తక్కువ పరిహారం ఇచ్చారు. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక రూ.4,311 కోట్ల పరిహారం చెల్లించాం. కానీ 2019లో వచ్చిన ప్రభుత్వం ఆ ఐదేళ్లలో ఒక్కసారి కూడా మీ గురించి ఆలోచించడం కానీ, పట్టించుకోవడం కానీ చేయలేదు. కనీసం మీ సమస్యల పట్ల ఆలోచించిన దాఖలాలు కూడా లేవు. పోలవరం పూర్తవ్వాలంటే తెలంగాణలోని 7 ముంపు మండలాలు ఏపీలో విలీనం చేయాలని అప్పట్లో ప్రధాని మోదీని ఒప్పించాం. వీలైనంత వరకు మీకు న్యాయం చేసి ఆదుకోవాలని ముందుకెళ్లాం. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వాసితుల అకౌంట్లో రూ.829 కోట్లు జమ చేశాం. 2014-19 మధ్య మా ప్రభుత్వం ఇచ్చే పరిహారం సరిపోదని ప్రతిపక్షంలో ఉన్న జగన్ రూ.10 లక్షలు పరిహారం ఇస్తానన్నాడు...ఇచ్చాడా.? ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ఒక్కపైసా బాధితులకు రూపాయి కూడా ఇచ్చింది లేదు. కనీసం వరదలు వచ్చినప్పుడు కూడా మిమ్మల్ని పట్టించుకోలేదు. మళ్లీ రానున్న రోజుల్లో మీ దగ్గరకు వచ్చి అది చేస్తాం... ఇది చేస్తాం అని చెప్పి మీ వద్దకు వస్తారు. గత పాలకులు పోలవరం ప్రాజెక్టుకు ఏ గతి పట్టించారో చూశాం. 2019లో మా ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉండుంటే 2020కి ప్రాజెక్టు పూర్తయ్యేది. ఆలస్యం చేయడం వల్ల ఖర్చు భారీగా పెరిగిపోయాంది. రూ.400 కోట్లతో డయాఫ్రం వాల్ కడితే వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకు పోయింది. ఇప్పుడు మళ్లీ రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రంవాల్ నిర్మిస్తున్నాం.ప్రజాధనాన్ని విచ్చలవిడిగా వృథా చేశారు. ఖర్చు పెట్టే ప్రతిపైసా మీకే చెందాలి. ప్రజల సొమ్మును ప్రజల కోసమే ఖర్చు చేయాలి తప్ప దుర్వినియోగం చేయకూడదు.

**గత పాలకులు పోలవరం నిధులు మళ్లించారు....**

నేను సోమవారాన్ని పోలవరంగా మార్చుకుని పనిచేశాను. 33 సార్లు ప్రాజెక్టును సందర్శించాను. 2027 నాటికి పునరావాసాలు పూర్తి చేస్తాం. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తాం. కొందరి పేర్లుతొలగించారనిబాధితులు చెబుతున్నారు ... విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం చెల్లిస్తాం ఏ ఒక్కరికీ అన్యాయం జరగనివ్వం. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధులను గత పాలకులు ఇతర అవసరాలకు మళ్లించారు. ప్రాజెక్టు సకాలంలో పూర్తయి ఉంటే మీరు ఈ పాటికే స్థిరపడేవారు. పోలవరం హైడల్ ప్రాజెక్టు పూర్తయి ఉంటే రూ.2,500 కోట్ల ఆదాయం వచ్చేది. దాన్ని కూడా ఆలస్యం చేయడంతో అదనపు భారం పడి ఖర్చు కూడా పెరిగింది.

**మాప్రభుత్వంలో మాయమాటలు చెప్పేవారు లేరు...**

పునరావాసం కల్పించిన తర్వాత మీ ఆదాయ మార్గాలు, జీవన ప్రమాణాలు పెరగడానికి చర్యలు తీసుకుంటాం మీరు బ్రహ్మాండంగా ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించారు. మీరు ధైర్యంగా ఉండండి. ఇది మీ ప్రభుత్వం... మనందరి ప్రభుత్వం. మంచిని మంచిగా చెప్తే మరింత మంచి జరుగుతుంది. మంచి చేసిన వారికి సహకరించకపోతే తప్పే అవుతుంది. ఈ ప్రభుత్వంలో దళారులు, దొంగలు, మోసగాళ్లు, మాయ మాటలు చెప్పేవారు అస్సలు లేరు. చేసే పని మాత్రమే చెప్పి చేసి చూపిస్తాం. ప్రాజెక్టు కోసం గిరిజనులు ఎక్కువ త్యాగం చేశారు. ఇళ్లు నిర్మించుకునే గిరిజనులకు రూ.75 వేలు అదనంగా మన కూటమి ప్రభుత్వం అందిస్తోంది' అని సీఎం చంద్రబాబు అన్నారు.

# ఉత్తమ మోటివేషనల్ స్పీకర్ ట్రైనర్‌గా ఎం.లిఖిత





**ఏలూరు, మేజర్‌న్యూస్:** హైదరాబాదు నగరం సికింద్రాబాద్ హోటల్ మినర్వా గ్రాండ్‌లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యక్తులకు నైపుణ్యతకు సంబంధించి ట్రైనింగ్ పూర్తి చేసుకున్న సభ్యులకు రెండు రోజుల కార్యక్రమం ఆఫ్లైన్లో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు, యాక్టర్ ప్రదీప్, ప్రెసిడెంట్ రామచంద్రుడు, వైస్ ప్రెసిడెంట్‌మాధవి పాల్గొన్నారు. ఇందులో ఏలూరు జిల్లా దెందులూరు గ్రామానికి సంబంధించిన ఎం. లిఖిత అద్భుత ప్రతిభ కనపరిచినందుకు ఆమెకు యాక్టర్ ప్రదీప్ కుమార్, గంప నాగేశ్వరరావు చేతులమీదుగా మోటివేషనల్ స్పీకర్ ట్రైనర్‌గా ప్రశంసా పత్రం అందుకున్నారు అంతేకాకుండా ఎం.లిఖితను ప్రశంసిస్తూ ఆమె సేవలు విద్యార్థులకు సమాజానికి చాలా అవసరం ఉందని,అదే విధంగా ఆమె నైపుణ్యం ద్వారా సమాజంలో అవగాహన పెంచాలని అన్నారు. ఎం.లిఖిత ప్రతిభ వల్ల ఆ ట్రైనింగ్లో ఆమెకు మొదటి స్థానం రావడం చాలా గర్వకారణమని వారు అభినందించారు

# భీమవరం,పాలకొల్లులో విజిలెన్స్ అధికారుల సంయుక్త తనిఖీలు





**భీమవరం,పాలకొల్లు:** ఏలూరు రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్మెంట్ అధికారి వి.శ్రీరాంబాబు ఆధ్వర్యంలో భీమవరం,పాలకొల్లు పట్టణాల్లో విజిలెన్స్,సేల్స్ టాక్స్, లీగల్ మెట్రాలజీ శాఖల సంయుక్త తనిఖీలు నిర్వహింరు. భీమవరంలో శ్రీ సునీత జ్యువెలర్స్, వికె బులియన్స్ గోల్డ్ షాపులపై నిర్వహించిన తనిఖీలలో అన్‌స్టాంప్డ్ ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్లు ఉండటం గుర్తించారు.

అదనంగా,సునీత జ్యువెలర్స్‌లో రికార్డుల ప్రకారం ఉండవలసిన దానికంటే 5 కేజీల వెండి నిల్వలు ఎక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించి, సంబంధిత శాఖలు కేసులు నమోదు చేశారు. అనంతరం పాలకొల్లులో పట్నాల బ్రదర్స్ జ్యువెలరీ షాపులో బంగారం నిల్వల్లో 253 గ్రాములు,వెండి నిల్వల్లో 1500గ్రాములు తక్కువగా ఉండగా, శ్రీనివాస జ్యువెలర్స్‌లో 92గ్రాముల బంగారం,1000 గ్రాముల వెండి నిల్వలు తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో సేల్స్ టాక్స్ అధికారులు కేసులు నమోదు చేశారు.

ఈతనిఖీలలో విజిలెన్స్ ఇన్స్పెక్టర్లు పి.శివరామకృష్ణ,డి. ప్రసాద్ కుమార్, విజిలెన్స్‌ఎస్‌ఐలు చి.రంజిత్ కుమార్, కె.సీతారామ్, సేల్స్‌టాక్స్ అధికారులు పి.వి.హేమమాలిని,ఎస్కే. షబ్బీర్,లీగల్ మెట్రాలజీ అధికారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కైకలూరు కూటమి నేతల దాడిలో గాయపడిన విలేఖరి ఏలూరు ఆసుపత్రికి తరలింపు

**ఏలూరు, మేజర్ న్యూస్ :** కైకలూరు వైస్ ఎంపిపి ఎన్నిక సందర్భంగా కూటమి నాయకులు జరిపిన దాడిలో తీవ్రంగా గాయపడినకైకలూరు కు చెందిన న్యూస్ రైట్ పత్రిక ఎడిటర్ కురెళ్ళ కిషోర్‌ను ఏలూరు ప్రభుత్వాసుపత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించారు. కైకలూరు రిపోర్టర్ కిశోర్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో విషమ పరిస్థితిలో వున్నప్పటికీ కూటమి నాయకులు ఎవరూ స్పందించకపోవడం దుర్మార్గమని ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర ఉపాధ్యక్షులు కె మాణిక్యరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కెవికె కిశోర్ , బి కిశోర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దాడిలో తలకు, కాళ్ళకు తీవ్ర గాయాలై విషమ పరిస్థితిలో ఉన్న కురెళ్ళ కిశోర్‌ను తొలుత కైకలూరు ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేసి పరిస్థితి విషయమంగా ఉండడంతో ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్చారని వారు తెలిపారు. కిశోర్ ఆరోగ్యం మెరుగయ్యేందుకు డాక్టర్లను కోరేందుకు ఆసుపత్రికి యూనియన్ నాయకులు వెళ్ళారని వివరించారు.

## స్వయం సహాయక సంఘ ఏన్యూమరేటర్లకు శిక్షణ తరగతులు



**పెరవలి,మేజర్‌న్యూస్:** 2025-26 సం.నకు స్వయం సహాయక సంఘాలకు వార్షికరుణ మరియు జీవనోపాదుల ప్రణాళికల తయారీ కొరకు ప్రాజెక్ట్ డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు ప్రతి గ్రామ సంఘం నుంచి 5 నుండి 6 వరకు ఎన్యుమరేటర్లును సంఘసభ్యులు 10వతరగతి ఆపైన చదువు కున్న వారిని ఎన్యుమరేటర్లు గా అన్ని గ్రామాలలో 300 మందిని గుర్తించడం జరిగింది. వారికి మార్చి 27వ తేదీ గురువారం పెరవలి మండల సమైక్య కార్యాలయంలో మొదటి బ్యాచ్‌గా 50 మందికి 2025-26 సం.నకుస్వయం సహాయకసంఘాలకు వార్షిక రుణ మరియు జీవనోపాదుల ప్రణాళికల తయారీపై ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ బండారు రామకృష్ణ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల సమైక్య పాలకవర్గ సభ్యులు, సీసీలు, అకౌంటెంట్, వివోఏలు మరియు ఎన్యుమరేటర్లు పాల్గొనడం జరిగింది.



## సీఎం చంద్రబాబుకు

# ఘన స్వాగతం



























**పోలవరం,మేజంన్యూస్** : పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించేందుకు గురువారం పోలవరం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్రమంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు.గురువారం మధ్యాహ్నం 12.10 ని.లకు హెలికాప్టర్ ద్వారా పోలవరం చేరుకున్న ముఖ్యమంత్రి ముందుగా ఏరియల్ సర్వేద్వారా ప్రాజెక్టపనులను పరిశీలించారు. ముఖ్యమంత్రికి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డా.నిమ్మల రామానాయుడు,రాష్ట్రమంత్రులు కొలుసు పార్థసారథి పుష్పగుచ్ఛంఅందించి స్వాగతంపలికారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, శాసనసభ్యులు చిర్రిబాలరాజు, బడేటి రాధాకృష్ణయ్య (చంటి),మద్దిపాటి వెంకటరాజు,పత్సమట్ల ధర్మరాజు, డా.కామినేని శ్రీనివాస్, పితాని సత్యనారాయణ, చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్‌కుమార్, ఏలూరు రేంజి ఐజి జి.వి.జి.అశోక్‌కుమార్,జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,ఎస్పీకె.ప్రతాప్‌శివకిశోర్,జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, ఏపి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్,ఏపీఏఎస్ సిపిసి చైర్మన్ పీతల సుజాత,ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ప్రభృతులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.

## గ్రంథాలయ సెస్ బకాయిలు

# వెంటనే చెల్లించేందుకు చర్యలు

### – మున్సిపల్ కమిషనర్లకు,పంచాయతీ అధికారులకు జేసి ఆదేశం



**భీమవరం,మేజర్‌న్యూస్:**జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన గ్రంథాలయ సెస్ బకాయిలను వెంటనే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను, పంచాయతీ అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లాలోని పురపాలక సంఘాలు, గ్రామ పంచాయతీలు జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన సెస్ బకాయిలపై మున్సిపల్ కమిషనర్లతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయ సంస్థకు సెస్ రూపేణా 4,53,48,404 రూపాయల బకాయిలు జమ కావాల్సి ఉందన్నారు. దీనిలో గ్రామ పంచాయతీల నుండి 2,96,90768 బకాయిలు ఉన్నాయన్నారు. మున్సిపాలిటీల వారీగా ఆయా కమిషనర్లతో సెస్ బకాయలపై ఆయన సమీక్షించారు. మున్సిపాలిటీల వారిగా ఇంటి పన్ను మొత్తం డిమాండ్, ఇప్పటివరకు వసూలు అయిన సొమ్ము ,ఇంకను ఎంత పెండింగ్ ఉన్నది, వసూలు అయిన సొమ్ములో సెస్ బకాయి వివరాలపై తనకు నివేదిక సమర్పించాలన్నారు.సెస్ బకాయిలు గ్రంథాలయ సంస్థకు చెల్లించేందుకు మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి పాలకొల్లు మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, నరసాపురం మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.శేఖర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# కొల్లేరును 5 నుండి 3వ కాంటూరుకు కుదించాలి

### – ప్రజలకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీని అమలు చేయాలి
### – సిపిఎం కొల్లేరు ప్రజా చైతన్య యాత్రలో నాయకుల డిమాండ్



**ఏలూరు రూరల్,మేజర్ న్యూస్:** కొల్లేరు ప్రజల సమస్యలపై సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొల్లేరు గ్రామాల్లో గురువారం ప్రజా చైతన్య యాత్రను నిర్వహించారు. ఏలూరు రూరల్ మండలంలోని పైడి చింతపాడు, పత్తి కోళ్లలంక, గుడివాకలంక, కోటేశ్వర దుర్గాపురం తదితరు గ్రామాల్లో సిపిఎం నాయకులు పర్యటించారు. కొల్లేరు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.లింగరాజు, కె.శ్రీనివాస్, పి.రామకృష్ణ తదితరులు మాట్లాడారు. కొల్లేరును 5 నుండి 3వ కాంటూరుకు కుదిస్తామన్న పాలకుల మాటలు నీటి మూటలుగా మిగిలిపోయాయని చెప్పారు. కొల్లేరులో 46 బెడ్ గ్రామాలు, 74 బెల్ట్ గ్రామాలలో మూడు లక్షల మంది మత్స్యకారులు, దళితులు ఉన్నారన్నారు. 2006లో ఆపరేషన్ కొల్లేరు పేరుతో ఐదో కాంటూరు లోపల ఉన్న వేలాది ఎకరాలను చెరువులన్నింటినీ ధ్వంసం చేసి లక్షలాదిమంది కొల్లేరు ప్రజల జీవనాన్ని నాశనం చేశారన్నారు. 5వ కాంటూరు పరిధిలో 77,138 ఎకరాల చెరువులు ధ్వంసం పేరుతో 86వేల ఎకరాలకు పైగా చెరువులు ధ్వంసం చేశారన్నారు.7500 ఎకరాల సొసైటీ చెరువులు,13వేల ఎకరాలలో జిరాయితీ భూముల చెరువులను ధ్వంసం చేశారన్నారు. 120 జీవో ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణాన్ని పరిరక్షిస్తామనే పేరుతో కొల్లేరును ధ్వంసం చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు కేసులో ఇంప్లిడ్ కాకపోవడం వలన సుప్రీంకోర్టు ఏకపక్షంగా తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. కొల్లేరును 5 నుండి 3వ కాంటూరుకు కుదించాలని, ఇందుకు అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని,కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు.కొల్లేరు గ్రామాలకు రోడ్లు, విద్యుత్, ప్రజలకు త్రాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కట్టా భాస్కరరావు,కె.లెనిన్ వివిధ గ్రామాల కొల్లేరు ప్రజలు పాల్గొన్నారు.